మరోసారి కేటీఆర్ ఔదార్యం

- రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి అండ
- మలేషియాలో చిక్కుకుపోయిన తండ్రికి తిరుగు ప్రయాణ ఏర్పాట్లు చేసిన కేటీఆర్
- కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



రెడ్డినాయక్‌ను ఇండియా తీసుకొచ్చేందుకు ఫ్లైట్ టికెట్ అరేంజ్ చేస్తానని ఎక్స్‌లో కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, మే 3(నమస్తే తెలంగాణ)/ పెంబి : రోడ్డు ప్రమాదంలో ఒకేరోజు ఇద్దరు కూతుళ్ల దుర్మరణం.. పరాయి దేశంలో ఉండి వారి కడసారి చూపునకు నోచుకోలేని తండ్రి.. ఆయనది కనీసం సొంత గ్రామానికి రాలేని పరిస్థితి.. ఇంతటి విషాద ఘటనతో దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధిత కుటుంబానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. ఘటనకు సంబంధించిన వివరాలు.. నిర్మల్ జిల్లా పెంబి మండలం లోతర్యతండాకు చెందిన బాణావత్ రెడ్డినాయక్, సుగుణల కూతుళ్లు బాణావత్ మంజుల(17), బాణావత్ అశ్విని(19) శుక్రవారం హైదరాబాద్‌లో ఎప్‌సెట్ పరీక్ష రాసి తిరుగు ప్రయాణమయ్యారు. వీరు ప్రయాణిస్తున్న కారు నిజామాబాద్ జిల్లా జాక్రాన్‌పల్లిలో అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టింది. ప్రమాదంలో అక్కాచెల్లెళ్లు ఇద్దరు మృతి చెందారు. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న ఈ విషాద ఘటనపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. మృతుల తండ్రి బాణావత్ రెడ్డినాయక్ ఉపాధి నిమిత్తం మలేషియాలో ఉన్న విషయం తెలుసుకున్న కేటీఆర్.. ఆయన వెంటనే తెలంగాణకు వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. అలాగే, మలేషియాలోని భారత దౌత్య అధికారులతో సమన్వయం చేయడంతోపాటు ప్రయాణ అనుమతులు, టిక్కెట్లతో సహా అన్ని ఏర్పాట్లను వేగంగా పూర్తిచేయాలని సూచించారు. కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానకు చేరుకొని మృతుల కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. వైద్యులు, పోలీసులు, అధికారులను సమన్వయం చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను అంబులెన్స్‌లో స్వగ్రామానికి తరలించి అంత్యక్రియల ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. తమకు అండగా నిలిచిన కేటీఆర్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

సంస్కృతం కోసం.. మాతృభాషను తొలగిస్తరా?

- ఇంటర్ బోర్డు ఉత్తర్వులను రద్దుచేయాలి
- ఎస్వీకే సభలో పలువురు వక్తల డిమాండ్

చిక్కడపల్లి, మే 3 : ఇంటర్మీడియట్‌లో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని తెచ్చేందుకు మాతృభాషను తొలగిస్తరా? అని పలువురు వక్తలు ప్రశ్నించారు. సంస్కృతం సబ్జెక్టును ద్వితీయ భాషగా తీసుకొచ్చేందుకు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు భాషాభిమానుల ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'తెలుగు రాష్ట్రంలో తెలుగుభాషకు అవమానం ఎందుకు? రెండో భాషగా తెలుగును తొలగిస్తరా?' అనే అంశంపై సమాలోచన సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి, ప్రొఫెసర్ జీ హరగోపాల్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి, మోతుకూరు నరహరి, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, శ్రీరంగాచార్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుభాష ద్రావిడ భాష నుంచి విడివడి స్వతంత్రంగా ఎదుగుతున్నప్పటి నుంచి అనేక ఆటుపోట్లను తట్టుకుంటూ నిలదొక్కుకున్నదని గుర్తుచేశారు. తన మౌలిక లక్షణాలను కాపాడుకుంటూ వస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణలోని పాత ఓరియంటల్(తెలుగు) కళాశాలను ప్రభుత్వ రంగంలో సకల సౌకర్యాలతో పునరుద్ధరించాలని కోరారు. మాతృభాష తెలుగుకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో తెలుగును తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చి అమలుచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డా. డీ చంద్రశేఖర్‌రెడ్డి ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, కవి యాకూబ్, ప్రొఫెసర్ సాగి కమలాకరశర్మ, డా. సిల్మానాయక్, వెల్దండి శ్రీధర్, రాఘవాచారి, వామన్‌కుమార్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏదుల నీటి తరలింపును సమ్మతించం

- పాలమూరు లిఫ్ట్ ప్యాకేజీ-3ని పూర్తిచేయాలి: నాగం జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, మే 3 : ఏదుల రిజర్వాయర్ నుంచి డిండికి నీటిని మళ్లించడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పాలమూరు ప్రజలు సమ్మతించరని మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లాలోని రైతులకు అన్యాయం చేసే విధంగా ప్రాజెక్టుల విషయంలో ప్రవర్తిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. డిండికి నీటి తరలింపు ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఈ నెల 1న పాలమూరు, ఎంజీకేఎల్‌ఐని మంత్రులు ఉత్తమ్, జూపల్లి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సందర్శించడంపై ఆయన స్పందిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో నాగర్‌కర్నూల్ జిల్లాకు ప్రాధాన్యతనిస్తామని చెప్పడం సంతోషమే.. అయినా ఏదుల నుంచి నీటి తరలింపును ఒప్పుకొనేదిలేదని తేల్చిచెప్పారు. అదనంగా 0.5 టీఎంసీలను తీసుకెళ్లాలంటే శ్రీశైలం ప్రాజెక్టు నుంచి లిఫ్ట్ చేసి తీసుకెళ్లాలని సూచించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కెనాల్ ప్యాకేజీ-3లో సున్నపురాళ్ల తండా నుంచి కుడికిళ్ల వరకు మూడున్నర కిలోమీటర్ల మేర కెనాల్ అసంపూర్తిగా ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తే జూలై మొదటి వరకు కాల్వ ద్వారా నీటిని ఏదుల, వట్టెం, ఇతర రిజర్వాయర్లకు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ రిజర్వాయర్ల కింద ప్రధాన, చిన్న, పంట కాల్వలు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని చెప్పారు. ఎంజీకేఎల్‌ఐలోని మరమ్మతులకు గురైన రెండు మోటర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి కాల్వల సామర్థ్యాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.

క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు

- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు

హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వ్యక్తులు క్రైస్తవ మతంలోకి మారిన రోజునే వారి ఎస్సీ హోదా రద్దవుతుందని, అలాంటి వారికి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద లభించే హక్కులు ఉండబోవని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద రక్షణ కావాలని పోలీసులకు ఫిర్యాదు చేసే హక్కు కూడా ఉండదని, ఒకవేళ ఆ విధంగా కేసు పెట్టినప్పటికీ అది చెల్లుబాటు కాబోదని తేల్చి చెప్పింది. ఇలాంటి ఫిర్యాదులపై పోలీసులు చార్జిషీట్లు దాఖలు చేయాల్సిన అవసరం కూడా లేదని స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించేందుకే ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని తీసుకొచ్చారని గుర్తుచేసింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా కొనసాగుతున్న చింతాడ ఆనంద్ అనే వ్యక్తి ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కొందరిపై ఫిర్యాదు చేయడాన్ని ఆక్షేపించింది. ఆ పాస్టర్ ఫిర్యాదు మేరకు పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేసింది. పదేండ్ల క్రితమే క్రైస్తవ మతంలోకి మారిన ఆనంద్ ఎస్సీ కాదని పేర్కొన్నది. ఈ మేరకు జస్టిస్ నూనెపల్లి హరినాథ్ ఇటీవల తీర్పు వెలువరించారు.

ఆదివాసీ యువతీయువకులు, అధికారులతో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

నేను ఆదివాసీ మూలాల నుంచే వచ్చా

- నల్లమల ఆదివాసీల సంక్షేమానికి సహకారం: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ
- నేచర్‌గైడ్ శిక్షణ పూర్తిచేసిన యువతకు సర్టిఫికెట్ల ప్రదానం

అచ్చంపేట, మే 3 : 'తాను ఆదివాసీ మూలాల నుంచే వచ్చానని, నల్లమలలో ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం పూర్తి సహకారం అందిస్తా'.. అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ కలెక్టర్ సంతోష్, జిల్లా అటవీ అభివృద్ధి అధికారి రోహిత్ గోపిడి ఆధ్వర్యంలో నల్లమలకు చెందిన 32 మంది నిరుద్యోగ యువత నేచర్‌గైడ్‌గా బెంగళూరులో శిక్షణ పూర్తిచేసుకున్నారు. హైదరాబాద్‌లో వారితో గవర్నర్ సమావేశమై శిక్షణ పొందిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. నేచర్‌గైడ్‌గా శిక్షణ పొందిన యువత నల్లమలలో పనిచేసే అవకాశం రావడాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోహిత్ మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి ఏటీఆర్‌లో నేచర్‌గైడ్‌గా పనిచేసేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. అప్పాపూర్, భౌరాపూర్ చెంచు మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంతోపాటు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు రాజ్‌భవన్ నుంచి విస్తరాకు మిషన్లు అందజేశారు. చెంచు యువకుడు నిమ్మల నాగరాజు నేచురల్ లిస్టు ఫొటోగ్రాఫర్ ప్రతిభను గవర్నర్ అభినందించారు.

'నరేగా' పనిదినాల తగ్గింపు శోచనీయం

4 నెలలుగా నిలిచిన వేతనాలు • కేంద్రంపై హరీశ్‌రావు ఆగ్రహం

హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): రాష్ర్టానికి మంజూరైన ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ (నరేగా) పని దినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 2024-25 సంవత్సరంలో 12.22 కోట్ల పని దినాలు మంజూరు చేయగా, ఈ ఏడాది కేవలం 6.5 కోట్ల పని దినాలకే పరిమితం చేసిందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి 42సార్లు చక్కర్లు కొట్టినా తెలంగాణకు సాధించింది ఏమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలున్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతున్నదని మండిపడ్డారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు శనివారం ఆయన ప్రెస్‌నోట్ విడుదల చేశారు.

4 నెలలుగా నిలిచిన వేతనం

ఉపాధి హామీ కూలీలకు 4 నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని, వారి జీవితాలతో చెలగాటమాడుతున్నదని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరో వైపు కేంద్ర ప్రభుత్వం కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పని దినాలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని బీఆర్‌ఎస్ పార్టీ తరుపున ఆయన డిమాండ్ చేశారు.

ఉపాధిలేక బతుకు భారమై..
సిరిసిల్లలో మరో నేతన్న ఆత్మహత్య

బత్తుల విఠల్ (ఫైల్)

రాజన్న సిరిసిల్ల, మే 3 (నమస్తే తెలంగాణ) : ఉపాధి లేక, ఆర్థిక ఇబ్బందులు తాళలేక సిరిసిల్లలో మరో నేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్యనగర్‌కు చెందిన బత్తుల విఠల్ (55) మరమగ్గాల కార్ఖానాలో జాఫర్(మెకానిక్)గా పనిచేస్తున్నాడు. భార్యశారద, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. అప్పు చేసి పెద్ద కూతురు శ్రుతిని సిరిసిల్లలోని గణేశ్‌నగర్‌కు చెందిన ఓయువకుడితో వివాహం జరిపించాడు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరెల ఆర్డర్లతో చేతినిండా పని లభించగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బతుకమ్మ చీరలు బంద్ దీంతో ఏడాదిన్నర కాలంగా పనిలేకపోవడం, అప్పులు తీర్చే మార్గం లేక కొన్ని రోజులుగా తీవ్ర మనస్తాపంతో ఉన్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. శనివారం సాయంత్రం భార్య శారద.. చిన్న కూతురు భార్గవితో కలిసి గణేశ్‌నగర్‌లో ఉంటున్న పెద్ద కూతురు ఇంటికి వెళ్లింది. ఎవరూలేని సమయంలో విఠల్ ఇంట్లోనే దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి ఇంటికి భార్య, కూతురు రాగా, తలుపులు ఎంతకీ తీయకపోవడంతో ఇరుగు పొరుగు వారు వచ్చి వాటిని పగుల గొట్టారు. విఠల్ ఆత్మహత్య చేసుకోవడం చూసి భార్య, కూతురు కన్నీరుమున్నీరుగా విలపించారు.

నేతన్న రుణమాఫీపై నీలినీడలు

- కమిటీ ఏర్పాటుచేస్తూ మార్గదర్శకాలు విడుదల
- లబ్ధిదారుల సంఖ్యను తగ్గంచేందుకేనంటూ నేతన్నల మండిపాటు

హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): గత ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని చేనేత కార్మికులకు లక్ష రూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ దాని అమలుకు మీనమేషాలు లెక్కిస్తున్నది. రెండు రోజుల క్రితం రుణ మాఫీ కోసం మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం లబ్ధిదారుల సంఖ్యను తగ్గించేందుకు కుయుక్తులు పన్నిందని తెలంగాణ వస్త్ర కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. నేతన్నలందరికీ రుణమాఫీ చేసే ఉద్దేశం లేకపోవడం వల్లనే జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి కమిటీలంటూ కొత్త నాటకానికి తెరతీసిందని ఆయా సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. లబ్ధిదారుల జాబితాను తొలుత జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి, ఆ తరువాత వాటిని రాష్ట్ర స్థాయి కమిటీ పరిశీలించి, సాధ్యాసాధ్యాలు బేరీజు వేసుకొని చివరికి రుణమాఫీ చేయడానికి కనీసం ఆరు నెలలు పడుతుందని భావిస్తున్నారు. ఇదంతా లబ్ధిదారుల సంఖ్యను తగ్గించుకోవడం కోసమేనని మండిపడుతున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కమిటీలతో నిమిత్తం లేకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే నేత కార్మికులందరికీ రుణమాఫీని వర్తింపజేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం నాయకుడు చెరుకు స్వామి, పవర్‌లూమ్ కార్మిక సంఘం నాయకుడు కూరపాటి రమేష్ డిమాండ్ చేస్తున్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : టీజీవో

హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కోరారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆయనతో పాటు అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 57 సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎస్‌కు వినతిపత్రం అందజేశారు.

పెండింగ్ డీఏలు మంజూరు చేయాలి

- సీఎస్‌కు టీఆర్టీఎఫ్ వినతి

హైదరాబాద్, మే 3(నమస్తేతెలంగాణ): పెండింగ్ డీఏల మంజూరుకు చొరవ చూపాలని ప్రభుత్వ కార్యదర్శి రామకృష్ణారావుకు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు కటకం రమేశ్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి విజ్ఞప్తిచేశారు. శనివారం ఆయనను సెక్రటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, ముఖ్యమంత్రి సైతం మార్చి తర్వాత మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

విద్యావిధానంలో సంస్కరణలు అవసరం

హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నాణ్యమైన విద్యాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాల విద్యలో పలు సంస్కరణలు అవసరమని ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, కార్యదర్శి సదానందం గౌడ్ పేర్కొన్నారు. శనివారం పాఠశాల విద్యలో 'నమోదు, నాణ్యత, నవ్యత' పేరుతో ఎస్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయి ఉపాధ్యాయుల అనుభవాలను పరిగణించి రూపొందించిన సంస్కరణలు, ప్రతిపాదనల సంపుటిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు అందజేశారు. కార్యక్రమంలో ప్రసాద్, దాసరి శ్రీధర్, పోల్ రెడ్డి, ఇఫ్తేకారుద్దీన్, రామ సుబ్బారావు, సాబేర్, ఆలీ పాల్గొన్నారు.

నా బదులు వాళ్లే పరీక్ష రాశారు

- మౌస్ పనిచేస్తలేదన్నా స్పందించలేదు
- సిబ్బంది నిర్లక్ష్యం వల్ల 40 ప్రశ్నలకు సమాధానాలివ్వలేదు
- మరోసారి పరీక్షకు అవకాశమివ్వాలి
- లేదంటే న్యాయ పోరాటం
- ఎప్‌సెట్ కన్వీనర్‌కు విద్యార్థి ఫిర్యాదు

విద్యార్థి అమార్థ్య

నస్పూర్, మే 3 : 'మౌస్ పనిచేస్తలేదని చెప్పినా స్పందించలేదు. మార్చడం వీలుకాదు అని చెప్పారు. సమస్య పరిష్కరించకపోగా నా బదులు వాళ్లే పరీక్ష రాశారు. సిబ్బంది నిర్లక్ష్యం వల్ల 40 ప్రశ్నలకు పైగా సమాధానాలు పెట్టకుండా బయటకు రావాల్సి వచ్చింది. మరోసారి పరీక్ష రాసేందుకు అనుమతివ్వాలి. లేదంటే న్యాయపోరాటం చేస్తా' అంటూ మంచిర్యాలకు చెందిన ఓ విద్యార్థి తెలంగాణ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ ఆన్‌లైన్ పరీక్ష నిర్వహణపై ఎప్‌సెట్ కన్వీనర్‌కు ఫిర్యాదు చేశాడు. వివరాలిలా.. మంచిర్యాలకు చెందిన అనవేన అమార్థ్య (హాల్ టికెట్ నంబర్ 2523ఎల్11078) పెద్దపల్లి జిల్లాలోని ట్రినిటీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్‌లో శుక్రవారం మార్నింగ్ సెషన్ పరీక్షకు హాజరయ్యాడు. అమార్థ్యకు కేటాయించిన కంప్యూటర్ సరిగా పనిచేయకపోవడంతో ఇన్విజిలేటర్‌కు ఫిర్యాదు చేశాడు. మౌస్‌లో సమస్య ఉన్నట్టు గుర్తించిన ఇన్విజిలేటర్ ఇప్పుడు మౌస్ మార్చే టైమ్‌లేదని, సమాధానాలు చెబితే మౌస్ ఆపరేట్ చేసి ఆన్సర్ పెడతానని పేర్కొన్నాడు. స్వయంగా కొన్ని ప్రశ్నలకు సమాధానాలు పెట్టాడు. కంప్యూటర్ సరిగా లేకపోవడంతో సకాలంలో సమాధానాలు రాయలేకపోయానని, మౌస్ మార్చాలని కోరినా నిర్వాహకులు మార్చలేదని విద్యార్థి వాపోయాడు.

శానిటేషన్‌పై డైలీ రిపోర్ట్!

- పనుల ఫొటోలు అప్‌లోడ్ చేయాలని కార్యదర్శులకు ఆదేశం

హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యను మెరుగుపర్చడంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ (పీఆర్‌ఆర్డీ) ప్రత్యేక దృష్టిపెట్టింది. డైలీ శానిటేషన్ రిపోర్టు (డీఎస్‌ఆర్) యాప్‌లో ఫొటోలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని గ్రామ కార్యదర్శులను ఆదేశించింది. ఈనేపథ్యంలో రోడ్లు, అంగన్‌వాడీ, స్కూళ్లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, పల్లె ప్రకృతివనం, నర్సరీ, వాటర్ లీకేజీ, నల్లా కనెక్షన్లు, నీటి సరఫరా, వీధిలైట్లు ఇలా ప్రతిదీ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని కార్యదర్శులకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. దీంతో గ్రామ కార్యదర్శులు 9గంటలకే గ్రామాలకు చేరుకుంటున్నారు. పారిశుద్ధ్య, మురుగు కాల్వల పూడికతీత పనుల ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. కార్యదర్శుల పనితీరును పీఆర్‌ఆర్డీ కమిషనరేట్‌లో అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. కాగా, ఇదేమీ కొత్తగా వచ్చిందని కాదని, నిరుడు బీఆర్‌ఎస్ హయాంలోనే నుంచి ఉన్నదేనని పంచాయతీ కార్యదర్శులు చెప్తున్నారు. తాము నిరుడు కూడా ఫొటోలు, వివరాలను అప్‌లోడ్ చేశామని పేర్కొంటున్నారు. కార్యదర్శుల్లో మహిళలు కూడా ఉంటాయని, పిల్లలను స్కూళ్లకు పంపించడం ఇతర వ్యాపకాలు పూర్తిచేసుకోవడం ఎలా కుదురుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ కార్యదర్శులు ఒక్కరే ప్రభుత్వ ఉద్యోగులా? అని ప్రశ్నిస్తున్నారు.

నీటివాటాలు తేలాకే ప్రాజెక్టుల అప్పగింత

సుప్రీంకోర్టుకు నివేదించిన తెలంగాణ సర్కారు

హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): ట్రిబ్యునల్‌లో నీటివాటాలు తేలేవరకూ రివర్ బోర్డుల గెజిట్‌ను అమలు చేయడం సాధ్యం కాదని తెలంగాణ ప్రభుత్వం మరోసారి తేల్చిచెప్పింది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు నివేదించింది. ఏపీ పునర్విభజన చట్టానికి అనుగుణంగా 2021లో రివర్ బోర్డుల గెజిట్‌ను జారీచేసిన కేంద్రం.. ఉమ్మడి ప్రాజెక్టులతో పాటు పలు కాంపోనెంట్ల నిర్వహణను రివర్ బోర్డులకు అప్పగించాలని నిర్దేశించిన విషయం తెలిసిందే. ఈ గెజిట్‌ను అమలు చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇప్పటికే విచారణను చేపట్టింది. గెజిట్ అమలుపై అభిప్రాయాలు తెలపాలని కేంద్రంతోపాటు కృష్ణా నదీయాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ)కి, తెలంగాణ సర్కారుకు గతంలోనే నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో సాగర్, శ్రీశైలంలోని 15 కాంపొనెంట్లను బోర్డుకు అప్పగించాలంటూ ఇటీవల కేఆర్‌ఎంబీ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. దీంతో కౌంటర్ అఫిడవిట్‌పై తెలంగాణ అధికారులు తాజాగా సుప్రీంకోర్టుకు రిజాయిండర్‌ను సమర్పించారు. కేంద్రం తరపున స్పందించేందుకు ఏపీ విభజన చట్టం కేఆర్‌ఎంబీకి ఎలాంటి అధికారాలను కట్టబెట్టలేదని స్పష్టం చేశారు. బోర్డు వేసిన అఫిడవిట్ విచారణార్హం కాదని పేర్కొంటూ.. దానిని కొట్టేయాలని కోరారు. నదీజలాల వినియోగానికి సంబంధించి రెండు రాష్ర్టాల మధ్య ఎలాంటి ఒప్పందాలు, ట్రిబ్యునల్ కేటాయింపులు లేవని వివరిస్తూ.. ఉమ్మడి ప్రాజెక్టులను బోర్డు ఎలా నిర్వహించగలదని ప్రశ్నించారు. ప్రస్తుతం తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి ట్రిబ్యునల్ విచారణ కొనసాగుతున్నదని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో నీటివాటాలు తేలేవరకూ ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించేది లేదని వివరించారు. నీటివాటాలు లేకుండానే ప్రాజెక్టులను బోర్డుకు అప్పగిస్తే తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని తెలిపారు. అదనపు కౌంటర్ అఫిడవిట్లు, డాక్యుమెంట్లను సమర్పించేందుకు అవకాశమివ్వాలని సుప్రీంకోర్టును కోరారు.

గజ్వేల్ ఈఎన్సీగా బస్వరాజ్

గజ్వేల్ ఈఎన్సీగా ఎస్‌ఈ బస్వరాజ్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు గజ్వేల్ ఈఎన్సీగా వ్యవహరించిన హరిరామ్ ఆదాయానికి మించి ఆస్తులను కూడబెట్టినట్లు ఏసీబీ గుర్తించి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హరిరామ్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం.. ఆయన స్థానంలో పీవీపీ ప్రసాద్‌కు ఈఎన్సీగా నియమించింది. కానీ, ఆ మరుసటి రోజే ప్రసాద్ పదవీ విరమణ పొందారు. దీంతో ప్రభుత్వం గజ్వేల్ ఈఎన్సీగా ఎస్‌ఈ బస్వరాజ్‌కు అదనపు బాధ్యతలను అప్పగించింది.

రెండేండ్లలో దేవాదుల పూర్తి

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- పెండింగ్ పనులు పూర్తి చేయాలి: పల్లా

వరంగల్, మే 3(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని అన్ని దశల్లో పనులను రెండేండ్లలో పూర్తి చేస్తామని సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం దేవన్నపేట శివారులోని పంపుహౌస్ స్టేషన్‌ను మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం పరిశీలించారు. పంపు హౌస్ వద్ద నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, నాగరాజు, రాజేందర్‌రెడ్డి, యశస్వినీరెడ్డి, వరంగల్ మేయర్ సుధారాణి, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్, ఈఎన్సీ అనిల్ కుమార్, సీఈ అశోక్ కుమార్ పాల్గొన్నారు. జనగామ నియోజకవర్గంలో ఆగిపోయిన దేవాదుల పనులను వెంటనే పూర్తి చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. జనగామ నియోజకవర్గానికి ధర్మసాగర్ నుంచి గండిరామారం వరకు నీరు తరలించే 4 మోటర్ల గురించి వివరించారు. మల్లన్నసాగర్ నుంచి తపాస్‌పల్లి వద్ద ఆగిపోయిన కాల్వ పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. గత ప్రభుత్వం మూడు లిఫ్ట్‌లకు సంబంధించి రూ.104 కోట్ల నిధులు మంజూరు చేసిందని, ఒక లిఫ్ట్ ద్వారా తరిగొప్పుల మండలంలోని 15 గ్రామాలకు నీరు అందించే పనులను పరిశీలించాలని సూచించారు.

తమిళ జాలరులపై శ్రీలంక దొంగల దాడి

- 17 మందికి గాయాలు

నాగపట్టిణం, మే 3: కోరమాండల్ కోస్తా సమీపంలో సముద్రంలో చేపలు పట్టేందుకు వెళ్లిన తమిళనాడు నాగపట్టిణం జిల్లాకు చెందిన 30 మందికి పైగా జాలరులపై శ్రీలంక సముద్రపు దొంగలు దాడి చేశారు. ఈ దాడిలో 17 మంది తమిళ జాలరులు గాయపడ్డారు. ఫైబర్ పడవలో కొడియాక్కరైకి ఆగ్నేయం వైపు ఉన్న జాలరులపై ఓ స్పీడ్ బోటులో వచ్చిన ఆరుగురు సముద్రపు దొంగలు పదునైన ఆయుధాలతో దాడి చేశారు. జాలరుల పడవలోని జీపీఎస్ పరికరాలు, చేపల వలలను లూటీ చేసిన దొంగలు అనంతరం సమీపాన ఉన్న ఇతర పడవలపై దాడి చేశారు. దాదాపు రూ.10 లక్షల వస్తువులను దొంగలు దోచుకున్నట్లు తెలుస్తోంది. గాయపడిన 17 మంది జాలరులను జిల్లా ప్రభుత్వ దవాఖానలో చేర్చి చికిత్స అందజేస్తున్నారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును
మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను	వరుడు కావలెను
★రెడ్డి:27 Yrs, 6 Ft, B.Tech., MS, USA, SWE, USA, 160K P/A, 50 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599	★రెడ్డి:24 Yrs, 5'6", B.Tech., MS, USA, SWE, USA, 180K P/A గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి:28 Yrs, 5'11", B.Tech (Bits Pilani) SWE, Hyd, 27 Lakhs P/A, Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9246960888	★రెడ్డి:25 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 10 Lakhs P/A, 30 Cr. ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. 9246960888
★నాయుడు:26 Yrs, 6 Ft, B.Tech, MBA (IIM), SWE, Hyd, 20 Lakhs P/A Well Settled గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229	★కాపు: 26 Yrs, 5'6", MCA, SWE, Hyd, 10 Lakhs P/A, Well Settled గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★మున్నూరుకాపు:28 Yrs, 5'10", B.Tech, SWE, Hyd, 21 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777	★మున్నూరుకాపు:25 Yrs, 5'4", MBA, HR Manager, 80,000/- P/M, Hyderabad వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★గౌడ:28 Yrs, 5'7", MS (Health Care) UK, UK Govt, Doctor, 2 Lakhs P/M గల వరునకు వధువు కావలెను. 7207930999	★గౌడ:26 Yrs, 5'5", B.Tech, MS, USA, SWE, USA, 120K P/A, 5 Cr. ప్రాపర్టీ) గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★పద్మశాలి:27 Yrs, 5'9", M.Tech., SWE, Hyd, 15 Lakhs P/A గల వరునకు వధువు కావలెను. 9246960888	★ముదిరాజ్: 25 Yrs, 5'3", B.Tech, SWE, Hyd, 9 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★CASTE NO BAR: 28 Yrs, 5'8', M.Sc., PG, Own Business, Hyd, 30 Lakhs P/A, 50 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777	★SC మాల:26 Yrs,5'4", B.Tech SWE, Hyd, 12 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★SC మాల:27 Yrs, 5'10" B.Tech., Business Analyst, Hyd, 12 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229	★SC మాల:33 Yrs,5'7", B.Tech MS, UK, SWE, UK, 120 K P/A గల వధువుకు (USA/UK) వరుడు కావలెను. 9701960229
★SC మాదిగ:27 Yrs, 5'8" B.Tech, SWE, Hyd, 11 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999	★SC మాదిగ:26 Yrs,5'3", B.Tech (IIT), MBA, IIM, Project Manager, Hyd, 10 Lakhs P/A గల వధువుకు వరుడు కావలెను. 7207930999
★2nd Match రెడ్డి, CASTE NO BAR: 38 Yrs, 6 Ft, B.Tech, IIT, MBA, USA SWE, USA, 250K P/A, Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9030315599	★2nd Match కాపు CASTE NO BAR: 34 Yrs, 5'4" BE, SWE, Hyd, 16 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

వరుడు కావలెను
★పద్మశాలి: 1981/5'3", 1984/5'2", 1985/5'3" Hyd అందమైన వధువులకు మొదటి వెల్ సెటిల్డ్, 20 Cr. ప్రాపర్టీ కలిగిన వరులు కావలెను. డైరెక్ట్: 7673926517

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857